పాలిటెక్నిక్ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలి

ఉట్నూర్, డిసెంబర్ 18 : ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు పాలిటెక్నిక్ కళాశాలలో నేరుగా ద్వితీయ సంవత్సరం డిప్లొమా కోర్సులో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆన్‌లైన్ దరఖాస్తు 30 జనవరి 2025 వరకు ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు ఐటీఐలో రెండు సంవత్సరాల కోర్సు పూర్తి చేసి, కనీసం 60 మార్కులతో ఉండాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు రాష్ట్రంలోని 10 ప్రభుత్వ ఐటీఐ మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్, కొత్తగూడెం, మల్లెపల్లి, మహబూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్, అల్వాల్, సంగారెడ్డి ఐటీఐ కళాశాలలో నేరుగా ప్రవేశం పొందవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9491460060 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ఎదులాపురం, డిసెంబర్ 18 : హైదరాబాద్‌లో ఈ నెల 22వ తేదీన నిర్వహించే తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ టీయూసీఐ అనుబంధ రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు దళిత్ పిలుపునిచ్చారు. బుధవారం ఆదిలాబాద్‌లో మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాదిమంది ఆటో మోటార్ కార్మికులు స్వయం ఉపాధితో జీవిస్తున్నారు. వీరికి ఎటువంటి ప్రభుత్వ సహాయం అందడం లేదన్నారు. పైగా పన్నుల రూపన ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కాని నేటికి సంవత్సరకాలం గడుస్తున్న అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ మహాసభకు ఆటో కార్మికులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్కే షకీల్, ఆటో కార్మికులు ఆకాశ్, నరేశ్, ఎండీ సహీబాజ్, జావిద్, నందు, మోసిన్, ఆసిఫ్, సచిన్ గౌడ్ పాల్గొన్నారు.

విశ్వకర్మ మహాసభ అధ్యక్షుడిగా శివ

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 18: విశ్వకర్మ మహాసభ అధ్యక్షుడిగా శివ కుమార్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు జగన్నాథ చారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఉత్తర్వులు జారీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలోని విశ్వకర్మలందరిని ఏకతాటిపై తీసుకువచ్చి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్‌జీయూకేటీలో బిల్డింగ్ ఆఫ్ క్యారెక్టర్

బాసర, డిసెంబర్ 18 : బాసర ట్రిపల్ ఐటీ (ఆర్‌జీయూకేటీ)లో బుధవారం బిల్డింగ్ ఆఫ్ క్యారెక్టర్ అనే అంశంపై కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి వీసీ గోవర్ధన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ముఖ్య అతిథిగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ మురళీ దర్శన్ మాట్లాడారు. సమాజాన్ని రూపొందించడంలో విలువలు, నైతికత ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఏవో రణధీర్‌సాగి, హ్యూమనిటీస్ అండ్ సోషల్ సైన్స్, అసోసియేట్ డాక్టర్స్ విఠల్, కౌన్సిలర్లు , అధ్యాపకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె

ఎదులాపురం, డిసెంబర్ 18 : తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో బుధవారం 9వ రోజు నిరసనలో భాగంగా ధూంధాం నిర్వహించారు. కళాకారులు పాటల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన హామీలు, విస్మరించిన తీరుతో పాటు ఉపాధ్యాయుల అవసరాన్ని వివరించారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రవీందర్, పార్థసారథి, దేవదర్శన్, ప్రకాశ్, ప్రియాంక, రాజన్న, శ్రీకాంత్, భోజన్న పాల్గొన్నారు.

నార్నూర్: భీంపూర్ గిరిజన ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు తిరుమల

కడెం: ఉపాధ్యాయులు లేక ఆటలాడుతున్న విద్యార్థులు

కుంటాల: కల్లూరు కేజీబీవీలో ఒకే చోట చదువుకుంటున్న అన్ని తరగతుల విద్యార్థులు

బోధన ప్రశ్నార్థకం

- సమ్మె బాటలో సీఆర్టీ ఉపాధ్యాయులు, సమగ్ర శిక్షా ఉద్యోగులు

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని గిరిజన ఆశ్రమ ప్రాథమిక పాఠశాల, నిర్మల్ జిల్లా కడెంలోని ఆశ్రమ పాఠశాల, కడెం మండలంలోని కల్లూరు కేజీబీవీ, తాంసిలోని కేజీబీవీలో విద్యా బోధన ప్రశ్నార్థకంగా మారింది. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీలు, సమగ్ర శిక్షా ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొద్ది రోజులుగా సమ్మె బాట పట్టారు. దీంతో ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యా బోధన చేసేవారు ఒకరిద్దరు ఉపాధ్యాయులు వందలాది మంది విద్యార్థుల హాజరు తీసుకోవడంతో పాటు పిల్లలకు కాపలాగా ఉన్నారు. ఏకోపాధ్యాయుల పాఠశాలకు తాళం వేసి దర్శనమిస్తున్నాయి.

నార్నూర్, డిసెంబర్ 18 : నార్నూర్ మండలం భీంపూర్ గిరిజన ఆశ్రమ ప్రాథమిక బాలుర పాఠశాలలో మూడు నుంచి పదో తరగతి వరకు 222 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. ఇందులో మూడు నుంచి ఐదో తరగతి వరకు ఈ పాఠశాలలో విద్యా బోధన సాగిస్తారు. ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు చదువుకునేందుకు భీంపూర్ జడ్పీ పాఠశాలకు వెళ్తారు. గిరిజన సంక్షేమ ప్రాథమిక బాలుర పాఠశాలలో విద్యా బోధన చేసేందుకు ఐటీడీఏ అధికారులు ముగ్గురు సీఆర్టీలు, ఒక రెగ్యులర్ ఉపాధ్యాయురాలిని నియమించింది. ఈ నెల 16 నుంచి సీఆర్టీలు సమ్మెకు దిగారు. విద్యార్థుల పర్యవేక్షణ కోసం రెగ్యులర్ ప్రధానోపాధ్యాయురాలు, వార్డెన్ మెస్రం తిరుమల విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం విద్యార్థుల పర్యవేక్షణతోనే సమయం అయిపోతుందని పేర్కొన్నారు. సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని సీఆర్టీలను తిరిగి పాఠశాలకు పంపేవరకు విద్యార్థులకు సక్రమంగా విద్యా బోధన జరగదని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.

కడెం, డిసెంబర్ 18: కడెంలోని ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు లేని కారణంగా విద్యార్థులు ఉదయం నుంచి మైదానంలోనే ఆటలాడుతు కనిపించారు. సీఆర్టీలు ఉట్నూర్‌లోని ఐటీడీఏ ఎదుట సమ్మెకు దిగడంతో తరగతులు సాగక విద్యార్థులు ఇలా ఆడుతున్నారు.

ఆరు బయట తరగతులు

కుంటాల, డిసెంబర్, 18 : కుంటాల మండలం కల్లూరు కేజీబీవీలో ఆరు నుంచి పదో తరగతి వరకు 225 మంది విద్యార్థులకు విద్యాబోధన చేసేందుకు ఎనిమిది మంది సీఆర్టీలు, తొమ్మిది మంది బోధనేతర సిబ్బంది ఉన్నారు. కొద్ది రోజులుగా సమగ్ర శిక్షా సిబ్బంది సమ్మె బాట పట్టడంతో విద్యార్థులు కేవలం ఒకే ఉపాధ్యాయుడి పర్యవేక్షణలో అన్ని తరగతులు నిర్వహిస్తున్నారు. అన్ని తరగతుల విద్యార్థులు కలిసి ఆరు బయట చెట్ల కింద కూర్చుని చదువుకుంటున్నారు.

తాంసి, డిసెంబర్ 18: తాంసిలోని కేజీబీవీలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. వారం రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెకు దిగడంతో కేజీబీవీలో ఉపాధ్యాయులు లేక బోధన నిలిచిపోయింది. మరోవైపు ఎమ్మార్సీకి తాళం వేసి సిబ్బంది సైతం సమ్మెలో ఉండడంతో విద్యాశాఖ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో విద్యార్థినుల తల్లిదండ్రులు సమస్యను కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ కమిటీ చైర్మన్ పెంట శ్రీకాంత్ యాదవ్ తెలపడంతో వారు ఎంతవోను కలిసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రశ్నించారు.

తాంసి: కేజీబీవీలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న విద్యార్థిని

విద్యార్థుల చదువుకు నష్టం

నేరడిగొండ, డిసెంబర్ 18 : సీఆర్టీలు సమ్మెలో పాల్గొనడంతో మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ ప్రైమరీ స్కూల్స్, ఏహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాలలతో పాటు పలు విద్యా సంస్థలు సమ్మె కారణంగా మూతపడ్డాయని లైవ్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ తెలిపారు. బుధవారం నేరడిగొండలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కనీసం పాఠశాలలు మూడు రోజులుగా మూతపడి ఉన్న ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. విద్యార్థుల చదువుకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు..కార్యక్రమంలో గిరిజన లైవ్ మండలాధ్యక్షుడు రాథోడ్ సందీప్, జిల్లా ఇన్‌చార్జి రాథోడ్ పాండు, లైవ్ బోథ్ ఇన్‌చార్జి వసంత్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్ర భవనం ప్రారంభం

సోన్, డిసెంబర్ 18: లోకల్ వెల్మల్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పెయింటింగ్ వేసి ఆధునీకరించిన భవనాన్ని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీపీవో శ్రీనివాస్, సీడీపీవో నాగలక్ష్మి, సూపర్‌వైజర్ జ్యోతి మంగళ, ఎంపీవో కలీం, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు కృషి చేయాలి

ఎదులాపురం, డిసెంబర్ 18 : మావల పోలీస్‌స్టేషన్ పరిధిలో అధికంగా నేరాలు నమోదవుతున్న ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని పోలీసు సిబ్బందికి ఎస్పీ గౌష్ ఆలం సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మావల పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఎస్పీ తనిఖీ చేశారు. మొదటగా ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి, సీఐ ఫణిదర్, మావల ఎస్ఐ విష్ణువర్ధన్‌లు ఎస్పీకి పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ ఆవరణ, పరిసరాలను పరిశీలించి వాహనాలపై ఆరా తీశారు. ఠాణాను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిసెప్షన్, సాంకేతిక నిపుణుల పనితీరు, ఉమెన్ హెల్ప్‌డెస్క్, సిబ్బంది వేచి ఉండు గది, స్టోర్, రికార్డు రూమ్‌లను పరిశీలించారు. అలాగే కేసుల వివరాలను తెలుసుకుని వాటి ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. ఎస్పీ వెంట ఎస్ఐ పవార్ గౌతమ్, సిబ్బంది ఉన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం

గోదావరి బ్రిడ్జిని పరిశీలించిన ఎస్పీ

బాసర, డిసెంబర్ 18 : బాసర వద్ద గల గోదావరి బ్రిడ్జిని బుధవారం ఎస్పీ జానకీ షర్మిల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గోదావరి వద్ద ఆత్మహత్యలు ఎక్కువవుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా బిడ్జిని పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వ సహాయంతో బ్రిడ్జికి ఇరువైపులా సుమారు ఆరు ఫీట్ల జాలీలు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి బాసర పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. బిడ్జిపై 24 గంటలు ఇద్దరు మహిళా పోలీసులు, రెండు ద్విచక్రవాహనాలపై బ్లూకోట్ సిబ్బందిని నియమించనున్నట్లు తెలిపారు. గజ ఈతగాళ్లను ఎల్లవేళల అందుబాటులో ఉంచి ఆత్మహత్యల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. బిడ్జిపై సగ భాగం నిజామాబాద్ జిల్లా పరిధిలో ఉందని, నిజామాబాద్ సీపీతో చర్చించి సమన్వయంతో ఆత్మహత్యల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అవినాశ్ కుమార్, ఎస్సై గణేశ్ పాల్గొన్నారు.

బాసర వద్ద బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎస్పీ జానకి షర్మిల

20 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు

బైంసా, డిసెంబర్ 18 : గోపాల్‌రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న బీఎస్సీ, ఎంపీసీ, బీకాం కంప్యూటర్స్ విద్యార్థులకు ఈ నెల 20వ తేదీ నుంచి ఫస్ట్ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ బుచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థులందరూ విధిగా పరీక్షలకు హాజరు కావాలని ఆయన కోరారు.

అమిత్ షా చిత్రపటం దహనం

ఇంద్రవెల్లి, డిసెంబర్ 18: రాజ్యసభలో భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అంబేద్కర్ మెమోరియల్ అసోషియేషన్ మండల ప్రధానకార్యదర్శి వాగ్మారే కామ్‌రాజ్ అన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి వాఖ్యలను నిరసిస్తూ బుధవారం ఇంద్రవెల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు ఆందోళన చేపట్టారు. అనంతరం అమిత్ షా చిత్రపటాన్ని దహనం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల నాయకులు, భీం ఆర్మీ, బహుజన సంఘాల నాయకులు మస్కే రాజ్‌వర్ధన్, సోన్‌కాంబ్లే జితేందర్, సత్యానంద్, ఉత్తమ్, శివాజీ, లక్ష్మణ్, పరత్వాగ్ దత్తా, ముకాడే ఉత్తమ్, షేక్ సుఫియాన్, మిర్జా జిలానీబేగ్, ఎండీ జునైద్, ఎండీ జహీర్, మానిక్‌రావ్, సుమీద్ పాల్గొన్నారు.

ఎదులాపురం, డిసెంబర్ 18: రాజ్యసభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాల సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేశ్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లో మాల సంఘం నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల జరిగిన గోబల్ మీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి కేవలం మాదిగ కులాలకు మద్దతు ప్రకటించడం సరికాదన్నారు. దళిత జాతికి సంబంధించిన అన్ని కులాలకు సరైన న్యాయాన్ని జరిగేలా ముఖ్యమంత్రి ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు మేకల మల్లన్న, మెట్టు ప్రసాద్, సింగర్ అశోక్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: అమిత్ షా చిత్రపటం దహనం చేస్తున్న దళిత సంఘాల నాయకులు

ఒకరి ఆత్మహత్య

తాంసి, డిసెంబర్ 18: భీంపూర్ మండలంలోని గోముత్రి గ్రామానికి చెందిన రైతు గేడం శంకర్(37) ఈ నెల 12న చేను నుంచి ఎక్కడికో వెళ్లిపోయాడు. కుటుంబీకులు బంధువుల ఇండ్లలో వెతికిన కనిపించలేదు. 15న పోలీసులకు ఫిర్యాదు చేశారు. భీంపూర్ పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్నారు. బుధవారం భీంపూర్ మండలం అందర్‌బంద్ శివారులో చెట్టుకు ఉరి వేసుకొని శంకర్ విగత జీవిగా కనిపించాడు. కొన్నాళ్లుగా శంకర్ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబీకులు పేర్కొన్నారు. శంకర్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కలీం తెలిపారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ఎదులాపురం, డిసెంబర్ 18 : ఆదిలాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో దారుల్ అన్సార్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం భిన్నత్వంలో ఏకత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చలి తీవ్రత దృష్ట్యా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దారుల్ అన్సార్ వెల్ఫేర్ సొసైటీ కరీంనగర్ ప్రతినిధి సయ్యద్ రిజ్వాన్, సభ్యులు, న్యాయవాది భావన, బండారి దేవన్న, చర్చి ఫాదర్ రాకేశ్ పాల్గొన్నారు.

పిల్లలకు..

ఎదులాపురం,డిసెంబర్18 : ఆదిలాబాద్‌లోని బ్రహ్మణ వాడలోని అర్బన్ రెసిడెన్షియల్ బ్రిడ్జి స్కూల్‌లో సాయిలింగి వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో ఉపాధ్యక్షుడు నాలం అనిల్ బుధవారం తల్లిదండ్రులు లేని పిల్లలకు చలికాలం నేపథ్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడ్వాయిజరి కమిటీ సభ్యులు సురేశ్, భాస్కర్, సొసైటీ మేనేజర్ పసుపుల రాజు, సెక్రోరియల్ అధికారి శ్రీకాంత్, స్పెషల్ ఆఫీసర్ ప్రశాంత్ రెడ్డి, అకౌంటెంట్ దత్తు పాల్గొన్నారు.

నాగోబా ఆలయ వార్షికోత్సవం

ఇంద్రవెల్లి, డిసెంబర్ 18: కేస్లాపూర్ నాగోబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. బుధవారం ఆలయంలో మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్ ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజన వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మెస్రం వంశీయుల పెద్దలు చిన్నుపటేల్, బాదిరావ్‌పటేల్, లింబూరావ్‌పటేల్, జంగుపటేల్, కోసేరావ్, దాదారావ్, సోనేరావ్, దేవ్‌రావ్, శేఖర్‌బాబు, నాగ్‌నాథ్, ఆనంద్‌రావ్ పాల్గొన్నారు.

పనుల్లో పూర్తి నాణ్యతను పాటించాలి

ఇంద్రవెల్లి, డిసెంబర్ 18: ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో పూర్తి నాణ్యతను పాటించాలని డీఆర్డీవో సాయన్న అన్నారు. బుధవారం మెండపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల సర్వేతో పాటు చేపడుతున్న పశువుల పాక నిర్మాణ పనులను పరిశీలించారు. మర్కాగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని నవగూడలో నిర్మాణం చేసే చెక్‌డ్యాం స్థలంతో పాటు ఇతర పనులను పరిశీలించారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్, టీఏలు సంతోష్, మహేందర్, జాదవ్ విఠల్ ఉన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

కడెం, డిసెంబర్ 18 : ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేశ్‌నాయక్ అన్నారు. బుధవారం కడెంలో జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుంటే దశల వారీగా ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. అనంతరం నూతన ఉపాధ్యాయులకు సభ్యత్వం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, కార్యవర్గ సభ్యులు మధుకర్, జ్యోతి, శ్రీహరి పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికతో చదువుకోవాలి

దిలావర్‌పూర్, డిసెంబర్ 18 : విద్యార్థులు ప్రణాళికతో చదువుకోవాలని ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం దిలావర్‌పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదుల్లోనికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. 90 రోజుల ప్రణాళికతో వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. జిల్లా మాధ్యమిక అధికారి జాదవ్ పరశురాం, కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ ఉన్నారు.

వీసీడీ కార్యాలయం ప్రారంభం

ఇచ్చోడ, డిసెంబర్ 18: మండల కేంద్రంలోని వీసీడీ కేంద్రాన్ని ఎంపీడీవో లక్ష్మణ్, అధ్యక్షుడు నారాయణతో పాటు కార్యవర్గ సభ్యులు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సురేశ్, మాజీ ఎంపీపీ ప్రీతమ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ లోక శిరీష్ రెడ్డి, వీడీసీ సభ్యులు మహ్మద్ ఖాన్, కృష్ణారెడ్డి, భీంరెడ్డి, 32 కులాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

కేంద్రీయ విశ్వవిద్యాలయం కోసం స్థల పరిశీలన

బాసర, డిసెంబర్ 18 : బాసరలో నిర్మించనున్న కేంద్రీయ విశ్వవిద్యాలయం కోసం బుధవారం ఆర్డీవో కోమల్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాసరలో నిర్మించనున్న కేంద్రీయ విశ్వవిద్యాలయానికి స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, నివేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, BAQRI ORWA BIN EQBAL (Old name) S/o. EQBAL BIN ABDULLA BAQRI, R/o. H.No.4-3-364,Bhuktapur,Adilabad.Is Here is hereby Change My Name as "ANAS BIN IQBAL" (New Name) as per my all Educational And Identification proofs. Holding Passport No.P2610360, Dt : 24.05.2016 to 23-05-2021, issued at Hyderabad. Hence Declared.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

పత్తిలో తేమ శాతం సడలింపు ఇవ్వాలి

బోథ్, డిసెంబర్ 18: బోథ్ మండలంలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని, పత్తిలో తేమ శాతం 15 నుంచి 20 శాతం వరకు సడలింపు ఇవ్వాలని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ సీసీఐ అధికారులను కోరారు. బుధవారం మండలంలోని రాఘవేంద్ర, సాయి దత్త జిన్నింగ్ ఫ్యాక్టరిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఏమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసకురావాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ రైతు సంఘం అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, సురేశ్, విజయ్, రాకేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పొచ్చెర గ్రామానికి చెందిన విలాస్ రెడ్డి తండ్రి, బోథ్‌కు చెందిన కొట్టురి రాజు తల్లి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

ఎదులాపురం, డిసెంబర్ 18 : వృద్ధులు వ్యాధుల బారిన పడకుండా ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం నడక సాధన చేయాలని రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాథోడ్ జైసింగ్ అన్నారు. ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆడిటోరియంలో హెల్పేజ్ ఇండియా సహకారంతో వయోవృద్ధుల సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం వయోవృద్ధులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, ఏసీడీపీఓ మిల్కా హాజరయ్యారు. వైద్యులను సమాఖ్య ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ మాట్లాడుతూ వృద్ధులు వైద్యులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో వయోవృద్ధుల సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ దేవీదాస్ దేశ్‌పాండే, వైద్యులు శీనివాస్, సందీప్ జాదవ్, ఓం ప్రకాశ్, విజయమోహన్, వయోవృద్ధుల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 18: మధ